శ్రీమేధా దక్షిణామూర్తి గురు పరబ్రహ్మణే నమః.

శ్రీమచ్ఛంకర భగవత్పూజ్యపాదేభ్యో నమః.

శ్రీమచ్చిదానంద సరస్వతీ గురుభ్యోనమః.

శ్లో॥ పద్ధతిర్జయతాం శ్రీమచ్చిదానంద సరస్వతేః।
యస్యాం ప్రమాణతాంయాతి శ్రుతిస్మృతి గిరాంచయః॥

శ్రీ దీక్షితపద్ధతి నియమావళి.

శ్రీ శైవాద్వైత మతస్థాపక
కోటీశ్వరశాస్త్రి శర్మచే ప్రకాశితము.

మంజువాణీ ముద్రాక్షరశాల యందు
ముద్రితము.

౧౫౦౦ ప్రతులు.

శాలివాహన శకాబ్దములు ౧౮౨౮.

విశ్వావసు నామ సం॥ కార్తీక శు॥ ఆదివారము.

శ్రీమేధాదక్షిణామూర్తిగురుపరబ్రహ్మణేనమః.

శ్రీశంకరభగవత్పాదపూజ్యేభ్యోనమః.

శ్రీచిదానందసరస్వతీయతీంద్రాయనమః.

శ్లో॥ హిమవచ్ఛిఖరోత్పన్నస్వర్ధునీపూరసన్నిభాః।
కటాక్షాః పాంతు మాం నిత్యం చిదానందసరస్వతేః॥

పీ ఠి క.

శ్రీదీక్షితసిద్ధాంతనియమములన నెట్టియో వానివివరమును గుఱించి పలువురు నన్ను అడుగుచుండిరి అందులకు నేను శ్రీదీక్షితకాలమున పలువురు సంక్షుభితులై దీక్షితసమక్షమున గురుత్రయతాంబూలవిషయమును బంధుర్యాజన విషయమును ప్రమాణ పత్రికామూలముగఁ బరిష్కరించుకొని యున్నారు. అందులకు నేను శ్రీదీక్షితసమక్షమునఁ దచ్ఛిష్యులచే నొసర్చుకొనఁబడిన ప్రమాణపత్రములను శ్రీదీక్షితముఖ్యశిష్యులగు అద్వైతం. పర్వాం నృసింహశాస్త్రి దిట్టకవిఖిజయరామశాస్త్రి శ్రౌతం కోటీశ్వరశాస్త్రి, కనుప ర్తివేంకటగామ శ్రీవిద్యానందనాథులు కృత్తివెంటి ఆనందరామశాస్త్రి, అస్మద్విద్యాగురువర్యులగు శ్రీభావనారాయణశాస్త్రి మున్నగువారలచే బహుకాలమునుండీ ఆచరింపఁబడుచున్న విషయములను సంగ్రహించి శ్రీదీక్షితపద్ధతినియమావళి యనుపేర బ్రకటించితిని ఇందునను శ్రీదీక్షితకృతములగు విశ్వపత్యసురవిజయ శేషాసురవిజయ రాయకక్ష్యోవిజయజగన్నాథాసురవిజయ శ్రీనివాసమనో

నిరూపణ సిద్ధాంతదీపికా మహిషాసురవిజయ రామ దైత్యశిర
చ్ఛేదనములను గ్రంథములలోని వాక్యములను ప్రమాణము
లుగా గ్రహించియున్నాను.

గురుత్రయతాంబూలవిషయ మిదివఱకు కొన్ని తావుల సరి
గనె వినియోగమగుచున్నది. గాని కొన్ని తావుల నటుల జరు
గుటలేదు ప్రస్తుతముగురుత్రయతాంబూలము లందుంచు ద్రవ్య
మును వసూలుచేసి బ్రహ్మతాంబూలమున నుంచుద్రవ్యముద
ప్పి మిగిలిన ద్రవ్యమును దీక్షితకృతగ్రంథముద్రణమున నుప
యోగించదలచినాడను'


అందువలన ఆయుద్యమంబు స్వధర్మాచరణపూర్వకముగాను
గురుకృతజ్ఞతాసూచనాపూర్వకముగాను నియమావళియం దే
ర్పరచిన నియమంబుల శ్రద్ధాభక్తియుక్తముగా నియోగులమం
దరము జరిపినయెడల నెరవేరును అటుల జరుపుటకు గోరు
చున్నాడను.

పూళ్ల.	ఇట్లు విన్నవించు
ఏలూరుతా॥	శ్రీచిదానంద సరస్వతీప్రశిష్యుడు
౫-౧౧-౧౯౦౫	శ్రీ దైవాద్వైత మతస్థాపక కోటీశ్వరశాస్త్రిశర్మా.

శ్రీమచ్చిదానంద సరస్వతీయ తీంద్రాయనమః.

శ్రీలక్ష్మీనారాయణ.

దీక్షితపద్ధతినియమావళిః



ఉపనిషత్॥ "ధర్మంచర॥" తై॥ ఉ॥ ౧॥౧౧॥౧౯

ఉపనిషత్॥ "ధర్మేణపాపమపనుదతి ధర్మేసర్వంప్రతిష్ఠితంత స్మాద్ధర్మంపరమంవదంతి"॥ తై॥ ఉ॥ ౪॥౭౯॥౧౦౧॥

భగవద్గీతా॥ యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్య మేవ తత్॥ ౧౮॥౫

సూత్రం॥ అథాత స్సామయాచారికాన్ధర్మా న్వ్యాఖ్యాస్యామః॥ ధర్మజ్ఞసమయః ప్రమాణం॥ ఆప॥ధ॥ ౧॥౧॥౨

ఉపనిషద్భాష్యం॥ ఆత్మవిజ్ఞానాత్ ప్రాక్ శ్రౌతస్మార్తాని కర్మాణ్యుపన్యస్తాని కర్మభి స్సంస్కృతస్య పురుష స్యాత్మజ్ఞాన మంజసైన ఉపజాయతే॥

బ్రహ్మసూ॥సర్వాపేక్షాచయజ్ఞాదిశ్రుతేరశ్వవత్॥3॥౪॥౨౬

అధ్యాత్మరామాయణే॥ శ్లో॥ ఆదౌస్వవర్ణాశ్రమ వర్ణితాః క్రియాః కృత్వాసమాసాదిత శుద్ధమానసః॥ సమాప్యతత్పూర్వ ముపాత్తసాధనఃసమాశ్రయేత్సద్గురుమాత్మలబ్ధయే॥ పై ప్రమాణములచే నీశ్వరసంకల్ప జాతజగదంతః పాతులగు మానవు లం

దఱు స్వస్వవర్ణాశ్రమోచితనిత్యకర్మలను కామసంకల్పరహిత
ముగ ప్రమాణబుద్ధితోడ దేశకాలవయోఽనుగుణ్యముగా
నాచరించుటవిధి. ఐనను బ్రాహ్మణులందరు దధీచిగౌతమగాయ
త్రీశాపహతులై ఆగమములను,శాస్త్రవిరోధమై కొద్దికాలము
నుండి వచ్చుచున్న యాచారమునుఁ బ్రమాణముగఁ బరిగ్ర
హించి నిగమప్రతిపాదితము లగు, నిష్కామకర్మాచరణమును
బంధుయాజనమును, నియమపూర్వక, వేదాధ్యయనంబును,
వదలి " వేదైర్విహీనాశ్చపఠంతిశాస్త్రం శాస్త్రేణహీనాశ్చపు
రాణపాఠాః॥ పురాణహీనాః కృషిణోభవంతి భ్రష్టాస్తతో భా
గవతా భవంతి ,, యను నత్రిసంహితావచనానుసారముగ ని
తరవిద్యల నవ్యవస్థగఁ జదువుచుండిరి.

వేదముచదివిన కొందరైనను నవశ్యమొనర్పఁదగిన సంధ్యా
ది నిత్యకర్మంబులకును గృహ్యవిధులకును నుపయోగంబులగు
మంత్రంబులనైనను, అర్థయుతంబుగ నమువక, కేవలవేదమంత్ర
పాఠమునే చేయుచుండుటచే నందలి యర్థంబు దెలియక కొద్ది
కాలంబున నుండి భ్రమచే నాచరింపఁబడుచున్నదే సదాచారం
బని సామాన్యులగు లోకులను భ్రమింపఁజేయుచుండ, నార్త
త్రాణపరాయణుండును, జగదీశుండనగు మహేశ్వరుండు, దక్షిణాప
దాంశమున, కృష్ణానదీదక్షిణతీరమందలి రేపల్లెపురంబున, శాలి
వాహనశక ౧౭౮౧ సరియగు, ప్రమాదినామసం॥ జ్యేష్ఠమాసశు
క్లపక్షంబున, నందిరాజలక్ష్మీనారాయణ దీక్షితనామంబున నవత

[illegible]ంబం మన్మతంబు లఖండించి శ్రుతిస్మృతిప్రతిపాదితంబగు యో గమంతంబు ఆచరణప్రచారణములచే నభివృద్ధినొందఁజేసి, సిద్ధాంతదీపికాది గ్రంథరూపంబునసాత్మాభిప్రాయంబు శిష్యజనానుగ్రహార్థమై ప్రకటించి, పిదప పరమహంసాశ్రమంబుస్వీకరించి శ్రీచిద్వానందసరస్వతి,, యను మంగళనామ[illegible]లం[illegible]కృతులై శాలివాహనశక 1828 సరియగు శ్రీముఖనామ[illegible] [illegible]ర్తీక శుద్ధ సామ్యవాసరమున బ్రహ్మైక్యము నొం[illegible]

పిదప, శ్రీదీక్షితశిష్యులగు, అద్వైత[illegible] [illegible]సింహశాస్త్రి, దిట్టకవి విజయరామశాస్త్రి, శ్రౌతంకో[illegible] [illegible]శాస్త్రి, కృత్తివెంటి ఆనందరామశాస్త్రి, ఆత్మశిష్యుండగు, [illegible]గవ నాగేశ్వరావధాని, నందూరిసూరావధాని, లక్ష్మీ[illegible] [illegible]రాజు, శ్రీకనుపర్తి వేంకటరామ శ్రీవిద్యానందనాథులు, మొ[illegible] [illegible]గు వారల చ్చటచ్చట, శ్రీదీక్షితసిద్ధాంతముల బోధింపుచువ[illegible], పూర్వోక్త శ్రీదీక్షిత శిష్యుల శిష్యులును, అస్మత్పితృవ్యు[illegible] అగు శ్రీభావనారాయణశాస్త్రిగారి యనుగ్రహమున, శ్రీ[illegible]క్షిత సిద్ధాంతానుసారముగ విద్యనభ్యసించి, తదనుజ్ఞాతుడనై శ్రీదీక్షితసిద్ధాంతముల నందరకు బోధింపదలప "పద్ధతినియమంబుల విరళముగాఁ దెలిపినయెడల సాధకబాధకంబులనెఱింగి యింధుర్యాజనాదుల నవలంబించి శ్రీ దీక్షితపద్ధతియందు ప్రవేశించెద" మని పలువురు పలుక నందరకును వేఱువేఱుగా జెప్పటకష్టమని తలఁచి శ్రీదీక్షితశిష్యశిష్యులును, అస్మద్విద్యాగురు

వులును, అగు శ్రీభావనారాయణశాస్త్రిగారి వలన " శ్రుతిస్మృత్యాద్యాచరణముపద్ధతి " యని పలుమారు ప్రసంగవశమున వినియుంటినీగాన పద్ధతిప్రవర్తకు లగు శ్రీదీక్షితులవారిచే రచితములగు సిద్ధాంతదీపికాది గ్రంథానుసారముగ తెలుగుమాటలతో శ్రీ దీక్షితపద్ధతి నియమావళి యనుపేర నీగ్రంథము వ్రాయబూనితిని.

గ్రంథస్థప్రకరణవిభాగము.

౧ సంకల్పప్రకరణము.
౨ కర్మాచరణప్రకరణము.
3 బంధుయోజనప్రకరణము.
౪ గురుత్రయసభ్యపూజాప్రకరణము.
౫ శ్రాద్ధప్రకరణము.
౬ వేదాంతప్రకరణము.

అథమసంకల్పప్రకరణవివరణము.

"విధ్యుక్తం కర్మ కుర్వీత కామసంకల్పవర్జితం"
" కామ్యనయా యద్యత్కర్మ కరోతి తత్తత్ఫలమనుభవత్యేరండతైలఫేనవ దతో నిష్కామనయా సర్వం కర్మ కుర్యాత్ ॥ ఇతినారదపరివ్రాజకోపనిషది"

పై వచనము ననుసరించి కామసంకల్పరహితకర్మానుష్ఠానమున చిత్తశుద్ధిగలిగి జ్ఞానంబుసిద్ధించుగాన ప్రతిమానవుడు "ఉపాత్త

దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరముద్దిశ్య శ్రీపరమేశ్వరప్రీత్యర్థం" అని సంధ్యావందనాద్యశ్వమేధాంతము లగు నిఖిలకర్మలకును సంకల్పమును చేయవలయును గాని సకామసంకల్పము "ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థసిద్ధ్యర్థం" సకుటుంబస్య క్షేమస్థైర్యవిజయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం" అను వాక్యయుత మగు సంకల్పము శాస్త్రమునందు బంధహేతువని నిరసింపబడుటచే పరిత్యజించవలయును.

ఇదిసంకల్ప ప్రకరణము.

కర్మాచరణ ప్రకరణము

శ్లో॥ మంగళాయతనుమహేశస్తు చిదానందసరస్వతిః ।
మౌననిష్కంటకీభూతో వేద పంథాః చిరంపుస్తః.

ప్రథమభాగము, స్మార్తము.

౧ ఊర్ధ్వపుండ్రము.

శ్లో॥ ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రం చ ద్వావేతౌ ధారయేద్విజః
తయోరేకం పరిత్యజ్య రౌరవం నరకం వ్రజేత్॥

స్మార్తం॥ ౧౩౯ పేజీలో ఉన్నది.

ఏతద్వచనానుసారముగ సంధ్యాదియందు జలముచేతను సంధ్యాతర్పణానంతరమందు ఊర్ధ్వపుండ్ర విధియందున్న ప్రకారము మృత్తికచేతను ఊర్ధ్వపుండ్రమును, పిదప ఔపాసనాంతమున సర్వభస్మచేత త్రిపుండ్రమును ధరించవలయును.

ఊర్ధ్వాధోభాగముల నూర్ధ్వపుండ్రము గనబడునట్లనె అడ్డముగా, మూడుగీతలుగా భస్మను జలముచేత కలిపి ధరించవలయును.

ఛిద్రోర్ధ్వపుండ్రము, స్మార్తమతవిరుద్ధము గావున నది ధరించకూడదు.

ఊర్ధ్వపుండ్రశబ్దమునకు, కర్మధారయసమాసార్థమే ముఖ్యముగా గ్రహించవలయును.

సమాహార ద్వంద్వసమాసార్థమును వదలవలయును ఈవిషయమై విశేషాంశముల గోరువారు శ్రీదీక్షితకృత సిద్ధాంతదీపికాపుండ్రసూర్యోదయ సుదినము మున్నగు గ్రంథవిమర్శనము జేసినచో సంశయనివృత్తి కాగలదు.

౨ సంధ్యావందనము.

౧ పురాణాచమనము, స్మృత్యాచమనము, శ్రౌతాచమనము అని సంధ్యావందన మందు మూడు భేదములగు నాచమనములు వచ్చును. ఇతరస్థలములయందు రాదు.

౨ శ్రౌతాచమనము గాయత్రీ జపమునకు పూర్వమందును పరమునందును వచ్చును.

3 అర్ఘ్యప్రదానానంతరమున తర్పణసంకల్పమునకు ముందుఁ జేయునది ద్విరాచమన మని పేరు. స్మృత్యాచమనమె రెండు పర్యాయములుఁ జేసినచో ద్విరాచమన మని ఎఱుంగవలయును.

3 తక్కిన స్థలముల యందు (అనగా నాలుగు స్థలముల యందు) స్మృత్యాచమనము వచ్చును.

3 అర్ఘ్యప్రదానము.

శ్రీ విద్యారణ్య మతానుసారముగా అర్ఘ్యత్రయ ప్రదానానంతరమునను "ముఖ్యకాలాతిక్రమణదోషవిశుద్ధ్యర్థం, చతుర్థార్ఘ్యప్రదానంకరిష్యే" అనుసంకల్పముచేత ప్రాయశ్చిత్తార్ఘ్యమును చేయవలెను. ప్రాయశ్చిత్తార్ఘ్యము సప్తవ్యాహృతి సశిరస్క. గాయత్రి చేనుచ్చరించి జేయవలయును

ఇటులనె తామ్రపర్ణికావేరీ, తీరస్థ ద్రావిడపండితులు నాచరించుచున్నారు.

మఱికొందఱు కృష్ణపండితీయ వ్యాఖ్యానానుసారముగ ప్రాయశ్చిత్తార్ఘ్యప్రదానపూర్వకముగా అర్ఘ్యత్రయము జేయుచున్నారు

౪ ముద్రావిషయం.

"ఇతి ముద్రా న జానాతి గాయత్రీ నిష్ఫలా భవెత్"

"తుష్యంతి దేవతా స్తస్య ముద్రాణాం తు ప్రదర్శనాత్"

ఏతద్వచనాను సారముగ ముద్రాప్రదర్శనముచేత గాయత్రీవర్ణాధిష్ఠానదేవతలకు ఉపాసకునియం దాగ్రహము గలుగును గనుక గాయత్రీజపాత్పూర్వము సుముఖాది చతుర్వింశతి

(౨౪)ముద్రలను జపాత్పరమందు సురభ్యాద్యష్టముద్రలను గ
నుపరచవలయును.

౫ ఔపాసనము.

౧ స్మార్తకర్తయగు ఔపాసనమందు సాయంప్రాతః కాలములముందవి శేషముగ "అగ్నయేస్వాహా, అగ్నయేస్విష్టకృతే స్వాహా" అను ఈ రెండుహోమములనె జేయవలయును.

౨ కొందఱు ప్రాతఃకాలమున "సూర్యాయస్వాహా" అను హోమమును జేయుదురు స్వసూత్రకర్తయగు నాపస్తంబమహర్షికి అనభిమతముగావున నట్లు జేయగూడదు.

౩ ఆహుతిసంసర్గదోషనివృత్త్యర్థం 'వనస్పతి హోమంకరిష్యే' అనుసంకల్పముచేత "యత్రవేత్థేతి" అనుమంత్రముచే సమిద్ధోమము జేయవలయును.

౬ వైశ్వదేవము.

౧ తైత్తిరీయోపనిషదుక్త పాఠానుసారముగా, షడాహుతులను హోమము జేయవలయును.

౨ సోమాయస్వాహా,, అనుహోమమును షడాహుతులలో మఱికొందరుజేర్చెదరు, అట్టిహోమమును జేయఁజనదు.

౩ ప్రాతఃకాలమున పంచమహాయజ్ఞయుక్తముగా, రౌద్రాంతవైశ్వదేవము జేయవలయును.

౪ సాయంకాలమున పంచమహాయజ్ఞములవిడిచి, రౌద్రాంతవైశ్వదేవము జేయవలయును.

౫ ప్రాతఃకాలమునఁ శ్వానాభ్యాం శ్యామశబలాభ్యాం, అను శ్లోకద్వయముచే వాయసబలియు రాత్రియందుఁ యేభూతా, అను మంత్రమ్ముచే నక్తబలియు నుంచవలయును.

వైశ్వదేవవిధానమున జెప్పబడిన ప్ర॥ స్వగృహమున నాయా స్థానములందు బలుల నిడవవలయును అట్టివీలుకానిచో బలినిక్షేపణము నీక్రింద నుదహరించినప్రకారముగా నేకస్థలమునందే యిడవలయును.

	౩౩		౧-౨-౩-౪-౫-౬ అగ్ని. ౩౧ ౩౪-౩౬-౩౭		౩౨	
				౨౮		
పాత్ర	౧౫	౧౮	౧౧	౨౭		౩౫
౧	౧౪	౧౭	౧౦	౨౬		
౨	౧౩	౧౬	౯	౨౫		
౫	౧౨	౮	౭	౨౪		
పాత్ర				౨౩		
౧ ౨	నక్తబలి			౨౨		
				౨౧		
	కర్తపూర్వోపస్థలము			౨౦		
				౧౯	౩౦	౨౯

౭ వైశ్వదేవాంగ భూతపంచమహా యజ్ఞములో మనుష్యయజ్ఞానంతరమున “ప్రజాపతయే స్వాహా” అనుమంత్రముచేత, అగ్నిసన్నిధియందు దశబల్యంతర్గత ప్రజాపతిబలికి సమ్మానముగా దక్షిణభాగమునం దుంచవలయును.

౮ కొందరు “స్వాధ్యాయ బ్రహ్మయజ్ఞమే బ్రహ్మయజ్ఞముగాని” వైశ్వదేవాంగభూత మగు బ్రహ్మయజ్ఞమక్కఱలే దందురు, ఆవాక్యము శ్రుతిస్మృతి సమన్వయముగానందున విశ్వసింపజనదు.

౭ దేవతార్చనము.

౧ ప్రాణాది దహరవిద్యోపాసనమునకు ప్రతినిధి యగు పంచదేవతాపూజనము బోధాయనసూత్ర ప్రకారము చేయవలయును.

౨ పాకయాజి జౌపాసనాగ్నియందు దేవతార్చనాంగ మగు చరుహోమమును జేయవలయును.

౮ సర్పబలి.

సర్పబలియం దారంభదినమున మాత్రమే సాయంకాలమువరకు, ఉపవసించి, పిదప బలుల నిడి భుజించవలయును ననునియమముగాని మరునాడు మొదలు ఉత్సర్గముగనుక అట్లుపవసింపనక్కఱలేదు. రెండుపర్యాయములు భుజింపవచ్చును. వ్రతనియమములు, అంగములు కర్మాచరణము అంగియుగాన తాత్కాలికదేహధర్మాను గుణ్యములగు నియమములతో అంగియగు కర్మంబాచరించుటయే ముఖ్యము.

౯ అష్టక.

పాకయాజి ప్రథమ ద్వితీయాష్టకలకు ప్రతినిధి యగు "ద ధ్యంజలి,,హోమే చేసి పిదప అన్వష్టకా శ్రాద్ధమును జరుపవలెయును.

౧౦ ఉపనయనము.

ఉపనయనారంభమునకు అనుపనీతప్రాయశ్చిత్తము చేసితిమిగ నుక పిదప వానికి ఏవిధమగు ఉచ్ఛిష్టాది సంపర్కమును గలు గ జేయగూడదు.

ఉపనీతుని ప్రథమదివసమున సాయంసంధ్య నారంభించిపిద ప నగ్నికార్యము, అనంతరమున నగ్న్యాసనము, పిమ్మట మా తృభిక్షయు పిదప పితృ మాతులభిక్షయు జరుపవలయును,

యథాకాలమున జాతాది సంస్కారములు జరిగించి యున్న యెడల అష్టమవర్షంబున ఉపనయనం బొక్కటియె జరుపవ లయును.

స్వసూత్రానుక్తమైనను ప్రణవశ్రద్ధామేధాదేవతోపాస నా త్మక మగు పాలాశకర్మ ఉపనయనత్రిరాత్రదీక్షాంతమున చే యవలయును.

౧౧ వేదవ్రతములు.

వేదవ్రతములునుషోడశసంస్కారములలో జేరినవిగనుక స్నా తకాత్పూర్వమును విధిగా జరుపుకొనవలయును.

౧౨ వివాహము.

౧. కన్యాదానాంతమున వరుడు గృహ్యాగ్నిస్థాపన మొన ర్చుకొని పిదప మధుపర్కము గ్రహింపవలయును.

౨ సుముహూర్తసమయమున, గుడమిశ్రజీరకము సూత్రానుక్తముగావున వధూవరులు ధరించకూడదు.

౩ వివాహమధ్యమందు పూర్ణిమవచ్చిన యెడల వైశ్వదేవమునర్చవలయు నని గృహ్యసూత్రమునందు విధింపబడియున్నది గనుక నటుల వైశ్వదేవమునర్చుట ముఖ్యము. స్వసూత్రానుక్తములైన సదస్యము, నాగబలియు ధాన్యకుట్టనము, వసంతోత్సవ, చూర్ణోత్సవ, చోళోత్సవ, పుష్పోత్సవములు కులదేవతాపూజ మొదలగునవి, కులసంప్రదాయాను సారముగా జేయవలయును

౪ స్వసూత్రానుక్తములైన అంకురార్పణముకాన్యాసాదులనున్ను అంగీకరించవలయును.

౧౩ హృదయసంసర్గహోమము.

నాకబల్యనంతరమున శాకున మంత్రపఠనము హృదయసంసర్గహోమమును చేయవలయును.

ఏకాగ్నికాండస్వరాదిసంస్కరణము.

ఏకాగ్నికాండమునకు, పదపాఠము, పాఠప్రాచుర్యము, లేమిచే సంప్రాప్తములైన స్వరవర్ణవిపర్యాసముల, విశ్వాపత్యసురవిజయసప్తమప్రకరణమున్ను శ్రీదీక్షితుల వారు, పాణినీయానుసారము సంస్కరించి యున్నారుగావున నటులనే యధ్యయనము జేయవలయును.

ఇది స్మార్తవిషయికమగు.

ప్రథమభాగము.

ద్వితీయ భాగము.

శ్లో॥ యతిభూపతి మాచార్యం చిదానందసరస్వతిః।
అప్రతిద్వం ద్వితీయస్యాగ్ర మంజలిర్నమగాహాత్వాం॥

శ్రౌతము.

౧ సప్తపాకయజ్ఞముల, నొనర్చియే శ్రౌతాగ్నిసంధానము ను జేయవలయును.

౨ శ్రౌతాగ్నిసంధాన మనగా, ఆహవనీయ, గార్హపత్య, దక్షిణాగ్నులనెడి త్రేతాగ్నుల సంపాదనము, దీనినేఆధాన మ నియెదరు, ఈయాధానము, అర్థాధానవిధిగా జేయవలయును.

3 స్మార్తాగ్నిని పరిత్యజించక త్రేతాగ్ని సంపాదనము జేయు టు అర్థాధానమందురు.

కలియుగమున, మన్వాదివచనానుసారముగ్గా పిష్టపశ్వధ్వర మునే జేయవలయును. ఇందులకు దగుప్రమాణ వచనములు శ్రీదీక్షితకృత "పిష్టపశ్వధ్వరవివేకమున" జూమనది.

ఇదికర్మాచరణప్రకరణము.

---

౩ బంధుయాజన ప్రకరణము

శ్లో॥ తనుత్రాంమంగళంభూయాశ్చిదానందసరస్వతీః
యత్తోయంమంగళావాసఃకరుణారసవారిధిః॥

౧ బంధుయాజన మనగా పరస్పరభేదబుద్ధిలేక యాజకత్వము నందరంగీకరించి యాజనాదుల నెరవేర్చుకొనుట.

౨ పలువుర కొకడే యాజకు డుండవలయు నని యు యాజకత్వమువలన నింద్యుల మగుదు మనియు నభిప్రాయము శాస్త్రవిరుద్ధము గావున నట్టియభిప్రాయము గలవారలు బంధుయాజనపరులుగారు.

౩ యాజన, అధ్యాపన, ప్రతిగ్రహము, లే విప్రునికి విహిత జీవికావృత్తులు.

౪ బంధుయాజన ముఖ్యోద్దేశ్య మేమనగా:—

అందరు తమతమవర్ణాశ్రమములకు వలయు మంత్రంబు లర్థయుతముగ జదువుకొని కర్మాచరణమున చిత్తశుద్ధిగలవారలై యందుచే మోక్షసాధన మగు జ్ఞానమును పొందవలయునని యెవ్వరికిని మంత్రములు రానిచో నొకడే పలువురకు యాజకుడై తద్ద్రిష్యముచే నిజదారాది సంరక్షణము జేసుకొనుట గాదని తెలిసికొనవలయును బంధువు లనగా వివాహాదిసంబంధములకు యోగ్యు లగు వారలు.

వివాహాదులయందు యాజకుండగు వానికి 'వసిష్ఠుడు బ్రహ్మ అనూచానుడు' అనుపదములు శాస్త్రములందున్నవిగావున ఆశ బ్దార్థములను గ్రహించి తదనుగుణమగు గౌరవమును జరుపవలయును.

ఇట్టివారలనే స్వధర్మానుష్ఠాన పరులనియును బంధుయాజన పరులనియును పద్ధతివారనియును జెప్పెదరు.

చక్రాంకన లింగధారణాదికము గలవారితో వివాహాదిసంబంధము గలుగజేసుకొనగూడదు.

బ్రహ్మచర్యవ్రతంబు కొద్దిరోజులైనను జరుపక వివాహము జేసుకొనకూడదు.

దేవతాసన్నిధియందేని ఎచ్చటనేని చేసికొనినను ఉపనయమునకు త్రిరాత్రదీక్షయు వివాహమునకు చతూరాత్రదీక్షయు శాస్త్రవిహితములుగనుక అట్టిదీక్ష లేనిద్విజరిపించకూడదు.

ముఖ్యము మధ్యమము అనిపద్ధతి ద్వివిధము పతితాశౌచపరిత్యాగము నియమాత్యేత యగు బ్రహ్మచారికి జ్ఞాత్యాశౌచ వర్జనమును నంగీకరించినవారలు ముఖ్యపద్ధతివారు.

పతితాశౌచపరిత్యాగము దక్క తక్కిన యావదంశముల నంగీకరించినవారలు మధ్యపద్ధతివారు ఈద్వివిధపద్ధతులు శ్రీదీక్షితాంగీకృతములే.

బంధుయాజనపరులందరు నిఖిలకర్మలయందు ఆద్యంతములగురుధ్యానము జేయవలయును.

బ్రహ్మయజ్ఞాంతమునకు గురుం భారద్వాజనగోత్రం బ్రహ్మీభూత లక్ష్మీనారాయణ హవిర్యాజిశర్మాణం వసురూపంస్వధానమ స్తర్పయామి" అనితర్పణము జేయవలయును.

ఇటులనే స్నానాంగతర్పణాముల యందును జేయవలయును. గురుత్రయపూజ జరిపించుటకు సంశయముగలచోటికి శ్రీదీక్షితశిష్యుడగు బంధుయాజనపరుడు వెళ్ళదగను.

బంధుయాజనముగల ప్రదేశముల గురుత్రయపూజవిధిగా జరుపుచుండవలయును. జరుపనిమొదల బంధుయాజనముకాదు నియమావళిప్రకారము తప్పక గురుపూజ చేయువలయును. జరుపనివారలు గురుకృతజ్ఞత లేనివార్లగుదురు. శాస్త్రజ్ఞులైనను గురుకృతజ్ఞత లేనివారలు మతమునకు తగిన వారలుగాదుగదా.

ఇదిబంధుయాజనప్రకరణము.

---

౪ గురుత్రయసభాపూజా ప్రకరణము

శ్లో॥ పాదారుణాబ్జోజపరాగసేవాజుష్టాసతాంమానసశైరవిణ్యాః శ్రీమచ్చిదానందసరస్వతీంద్రాయతీంద్రచంద్రాః లయేగురుం మహాః॥

గురుత్రయమనగా—

౧ అద్వైతమతసిద్ధాంతస్థాపకుం డగు శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారు.

౨ జీర్ణాద్వైతమతపునరుద్ధారకులగుశ్రీలక్ష్మీనారాయణదీక్షితులను పూర్వాశ్రమ నామధేయముగల వారునునగు శ్రీచిదానందసరస్వతీస్వాములవారు.

3 తత్తత్కాలకర్త బ్రహ్మత్వమొనర్చువారు:పైమువ్వురు గురుత్రయ మన బడుదురు.

ఈక్రింద జెప్పబోవుప్రకారము ఆయాకర్తలకు దగిన దక్షిణాదికమునునిచ్చి "వేదాంతవిజ్ఞాన" అనుమంత్రచతుష్టయముచే శంకరాచార్యులవారికిని "పరీక్ష్యలోకాన్"అనుమంత్రముచే శ్రీచిదానందసరస్వతిస్వాములవారికిని "బ్రహ్మాదేవానాం" అను మంత్రముచే ఆకర్తజేయించు బ్రహ్మకును నమస్కార పూర్వకముగా తాంబూలమును సమర్పించుకొనవలయును.

ఈగురుత్రయతాంబూలము కర్మాంగముగాన, సభ్యపూజాదులతో దీనికి సంబంధములేదు, గురుత్రయ తాంబూలానంతరమున బంధుయాజనపరులలో, పూజ్యులగు నొకరి కగ్రతాంబూలమును సమర్పించి పిదప విద్యాదియోగ్యతానుసారముగా తాంబూలాదుల నీయవలయును.

శ్రీశంకరాచార్యానంతరమున, నిష్కామకర్మాచరణము బ్రహ్మచర్యవ్రతము, ఊర్ధ్వపుండ్రత్రిపుండ్రధారణాదిస్మార్తలక్షణములను ఆచరణప్రచారణములచే, పునరుద్ధారంబు గావించిన శ్రీదీక్షితులవారి యెడకృతజ్ఞులై శ్రీశంకరాచార్యానంతరమున శ్రీదీక్షితులవారికి ద్వితీయతాంబూలమును తమతమగృహంబులందు ఇచ్చుచు, అసూయారహితులగు స్మార్తమతస్థులు అచట నున్నయెడల, తాత్కాలికప్రాప్తసభ్యులలో విద్యావయోజ్యేష్ఠత్వానుసారముగా గురుత్రయానంతరమున అగ్రతాంబూలమును వారికియ్యవలయును.

ఆలాగుజరుపుట కందరము అంగీకరించవలయును, అంగీకరించనివారలు శాస్త్రమును వదలి ఈర్ష్యయే ప్రధానముగా గలవారలని, ఎఱుంగునది.

గురుత్రయ తాంబూలగక్షణా వివరణము.

౧ గర్భాధానము
౨ పుంసవనము
౩ సీమంతము
౪ జాతకర్మము
౫ నామకరణము
౬ అన్నప్రాశనము

౭ చౌలము ౧౦ ఆగ్నేయవ్రతము

౮. గోదానము. ౧౧ సౌమ్యవ్రతము

౯ ప్రాజాపత్యవ్రతము ౧౨ వైశ్వదేవవ్రతము.

ఈకర్మలయందు ప్రథమతాం॥ కలాద్వయము రు ౦-౨-౦

ద్వితీయతాం॥ కలాచతుష్టయము ౦-౪-౦

తృతీయతాం॥ కలా ౦-౧-౦

ఈవిధముననజరుపునది.

స్నాతకము—

ప్రథమతాం॥ కలాత్రయము ౦-౩-౦

ద్వితీయతాం॥ కలాపంచకము ౦-౫-౦

తృతీయతాం॥ కలాద్వయము ౦-౨-౦

ఉపనయనము—

ప్రథమదినమందును,	ప్రథమతాం॥ కలాచతుష్టము	౦-౪-౦
సదస్యదినమందును,	ద్వితీయతాం॥ కలాషట్కము	౦-౬-౦
ప్రథమదివసప్రకార	తృతీయతాం॥ కలాద్వయము	౦-౨-౦
మేజరుపవలయును.		

ఉపనయనచతుర్థదినమునందొనర్చు పాలాశకర్మకు గర్భాధానాదులకు జెప్పినప్రకారము జరుపవలయును.

వివాహప్రథమదినసమున కన్యాదాత ఇయ్యవలయును.

ప్రథమతాం॥ కలాచతుష్టయము. రు ౦-౪-౦

ద్వితీయతాం॥ కలాష్టకము. ౦-౮-౦

తృతీయతాం॥ కలాద్వయము. ౦-౨-౦

వరుస తృతీయదివసమున ప్రథమదివసప్రకారమే ఇయ్యవలయును.

ఐదవదివసమున జరుగునాశబలియందు గర్భాధానాలకు జెప్పినప్రకార మివ్వవలయును, రజస్వలాప్రసూత్యాది గ్రహాపూజలయందును గర్భాధానాములకు జెప్పినప్రకారమే, గ్రహాముఖమునకుమాత్రము స్థాలీకమునకు జెప్పినప్రకారము జరుపవలయును.

ముఖ్యకాలమునందు జేయబడువైశ్వదేవమునకుకూడా పైనచెప్పినప్రకారము జరుపవలయును.

ముఖ్యకాలాతిక్రమణ దోషనివృత్తిచేసుకొని జేయబడు వైశ్వదేవమునకుప దేశాంతమున నీదిగువ నుదాహరించిన ప్రకారము జరుపవలెను.

ప్రథమతాం॥ శభాచతుష్టయము.	రు ౦-౮-౦
ద్వితీయతాం॥ ఏకరూప్యము.	౧-౦-౦
తృతీయతాం॥ శభాచతుష్టయము	౦-౮-౦

ఈప్రకారము బంధు యాజనపరు లందరు సర్వసాధారణముగా జరుపు కొనవలయును. హవిర్యజ్ఞములగు అభానాదిసభలయందు ముఖ్యకాలాతిక్రమణ దోషనివృత్త్యనంతరమున చేయబడువైశ్వదేవమునకు జెప్పినప్రకారముఇవ్వవలెను. ఈనియమావళియందు జెప్పిన దానికంటె నెక్కువగా ఇచ్చువారలను మేమేప్పుడుపబోవు దైవాద్వైతసభాకల్పతరు వను సం

ఘమున మాననీయులనుగా జేర్చెదము, ప్రథమద్వితీయ తాంబూలములందుంచు ద్రవ్యమును నిల్వజేసి యా ద్రవ్యముచే శ్రీదీక్షితకృత గ్రంథముల ముద్రణ మొనర్పించెదము. దీక్షితకాలమునందుండు "శైవాద్వైతసభాకల్పతరు" వను సంఘము మఱల కొద్దిరోజులలోనే ఏర్పాటు చేయబడును.

తమ గృహములయందు జరిగెడి శుభకార్యములయందు ఈ నియమానుసారముగా బంధుయాజనపనులందఱు జరిపించుదురని కోరుచున్నాను.

సంఘమేర్పడినతోడనే ఈ ద్రవ్యమును వసూలు చేయుట కాయా గ్రామములయందు ఒక్కొకరి నేర్పరచుకొందుము.

గురుత్రయములో మూడవ తాంబూలమునందుంచు ద్రవ్యము బ్రహ్మయే దీసుకొనవలయును. ఆయా కర్మజేయించు బ్రహ్మకు యాజనము విహితవృత్తి గావున విత్తశాఠ్యము చేయక దగిన ద్రవ్యము శక్తికొలది నీయవలెను.

గురుత్రయమందలి బ్రహ్మపూజ గౌరవార్థమేర్పడినది, గాని యాజకత్వము చేయించుటకు నిచ్చినది కాదు.

ఇది గురుత్రయ సభ్యపూజాప్రకరణము.

---

౫ శ్రాద్ధప్రకరణము

శ్రాద్ధములు ప్రశస్తములనియు అప్రశస్తములనియు ద్వివిధములు.

ప్రశస్తశ్రాద్ధములు—

సపిండీకరణానంతరమున జరుపబడునవి.

అప్రశస్తశ్రాద్ధములు—

మరణములు మొదలు సపిండీకరణాంతము చేయునవి.

ఆపద్వృత్తి యగు అశౌచాన్నభోజనము కలియుగమున విప్రులకు నిషిద్ధము గాన అప్రశస్తశ్రాద్ధము లగు ఏకోద్దిష్టషోడశములు హేమాద్రినారదవచనానుసారముగా హిరణ్యామకల్పమునన్నే చేయవలయును.

౧ యతి, నియమవంతుడగు బ్రహ్మచారి, షడంగసర్వవేదవిదుడు, షడంగవేదవిదుడు, వేదవిదుడు, సోమపుడు, ఆహితాగ్ని, ఏకయాజి, త్రిమధువు, త్రిణాచికేతుడు, త్రిసువర్ణుడు, జ్యేష్ఠసామగుడు, బహ్వృచుడు, రుద్రజాపి, ఛందోగుడు, అధర్వశిరసుడు, స్నాతకుడు, జపనిరతుడు, ధర్మపాచకుడు, చాంద్రాయణవ్రతచరుడు, సత్యవాది, గురువేదాగ్నిపూజాపరుడు, భాష్యజ్ఞుడు, శాన్తుడు, ఆత్మవిదుడు, ధీరుడు, బ్రహ్మభూతుడు, అనపి

త్రియుఁడు, ఋజువు, క్షమి, శాన్తుఁడు, దృఢవ్రతుఁడు, ఈమొదలగు వారలు శ్రాద్ధనిమంత్రణమునకు ముఖ్యకల్పము వారు.

పత్నీభ్రాతయు (భార్యతోఁబుట్టువు) భగినీభర్తయు (తోఁడబుట్టినదానిపెనిమిటి) దౌహిత్రుఁడును భాగినేయుఁడును (మేనల్లుడును) జామాతయు (అల్లుఁడు) శ్వశురుఁడు (మామ) ఆచార్యుఁడు (గురువు) ఋత్విక్కు శిష్యుఁడు మాతులుఁడు (మేనమామ) మాతామహుఁడు (తల్లితండ్రి) సపిండుఁడు (సన్నిహితజ్ఞాతి) మొదలగువారలు శ్రాద్ధనిమంత్రణమునకనుకల్పము వారు.

శ్రాద్ధాదులందును స్త్రీసహపంక్తి కూడదు సపిండీకరణమునఁదక్క ఆబ్దికాదులయందు విష్ణుస్థానమని నిమంత్రణము చేయరాదు.

ముత్తైదువులు కుంకుమ మొదలగునవి ధరించియే పాకము చేయవచ్చును.

ఆబ్దికాదులయందు వస్త్రపుష్పాదిద్రవ్యముల శక్తి కొలఁది తప్పక ఇవ్వవలయును.

తండ్రిసన్యసించినయెడల పుత్రులు సిద్ధిదినమున పార్వణశ్రాద్ధమును మఱునాఁడు ఆరాధనమును జరుపవలయును.

శిష్యులుమాత్రము సిద్ధిదినమున నారాధనమును మాత్రము చేయవలయును.

ఆబ్దికమును ఆరాధనమును ఒక్కదినముననే చేయుట ప్రతిషిద్ధము.

ఏకశాఖవారలైనను వివాహాదిసంబంధములకు యోగ్యులు కాని వారలను శ్రాద్ధమునకు నిమంత్రణము చేయుగూడదు.

ప్రశస్తశ్రాద్ధము లగు ప్రత్యాబ్దికాదుల యందు యోగ్యులగు బ్రాహ్మణులు దొరకని యెడల సాలగ్రామమున కర్పించి తన్నివేదితాన్నమును, సనియముండగు బ్రహ్మచారికిఁ బెట్ట వచ్చును. ఆవునకుఁ బెట్టవచ్చును. విధ్యుక్తముగా హోమమును జేయవచ్చును. లేక యజమాని భుజించవచ్చును.

యోగ్యుఁ డగు బ్రాహ్మణుఁ డొక్కఁడే దొరికిన యెడల వానిని పితృస్థానమున నిమంత్రణమొనర్చి విశ్వేదేవస్థానమున సాలగ్రామమున కర్పించ వలయును.

ద్వాదశాహసపిండీకరణానంతరమున సంవత్సరాశౌచము లేదుగనుక అనుమాసికాది శ్రాద్ధముల యందు అధిశ్రవణాది పఠన మొనర్చవలయును. మరణాది ద్వాదశాహసపిండీకరణాంతము జరుపఁబడు నగ్నశవశ్రాద్ధాదులయందు పాదప్రక్షాళనాదులు కూర్చాదులయందే భగవద్రూపమును భావించి జరుప వలయును.

ఇందులకు ప్రమాణము సిద్ధాంతదీపికయందుఁ జూచుకొన వలయును.

శవవహనము పారమార్థిక బుద్ధితో చేసినయెడల పక్షత్రయ స్నానము వలయును భుజింపక ఉండవలయునని నియమము లేదు. మృత్తికాస్నానము పంచగవ్యప్రాశనము. అష్టోత్తరశతగాయత్రీ జ

పము నొనర్చి నూతనయజ్ఞోపవీతములధరించి భుజింపవచ్చును.

పైతృమేధిక కర్త చేయించుటకు తప్పక వెళ్ళవలయును. శాస్త్రజ్ఞానములేని కొందఱు అటుల చేయుటకు సంశయించెదరు. అటుల సంశయించగూడదు.

ఇది శ్రాద్ధప్రకరణము.

౬. వేదాంతప్రకరణము.

శ్రీదీక్షితసిద్ధాంతానుసారముగా.

నిష్కామకర్మానుష్ఠానము మోక్షమునకు చిత్తశుద్ధిసంపాదనద్వారా పరంపరాసాధన మనియు జ్ఞానము ముఖ్యసాధన మనియు గుర్తెరింగి గార్హస్థ్యమున శ్రవణాదులచే, దృఢవైరాగ్యముకలిగి తురీయాశ్రమస్వీకార మొనర్పవలయును. ఇదేప్రకారము, ఈ పద్ధతిప్రవర్తకులందరు, అంతమున తురీయాశ్రమ మొనర్చియశశ్శరీరులయిరి.

ఇది వేదాంతప్రకరణము.

ఉపసంహారము.

ప్రతివిప్రుఁడు స్వస్వవర్ణాశ్రమోచితకృత్యోపయోగము లగు మంత్రాదుల సార్థముగా నియమముతో జదివి గీతాచార్యాఽనభిమత మగు సకామ సంకల్పము పరిత్యజించి నిష్కామసంకల్పముతో విద్యుక్తకర్మముల నాచరింపవలయును. అర్థరహితముగ వేదమంత్రము జదువుట కంటె అర్థయుతం బగు నిత్యకర్మోపయోగమంత్రాధ్యయనంబ యధికము. శ్రీదీక్షితుల వారిచే నిటుల ప్రచారిత మయినదిగావున దీనిని, "దీక్షిత పద్ధతి" అనిమెదరు.

ఇది యే శ్రీదీక్షితపద్ధతినియమావళి

పూర్ణ్వ,

ఇట్లువిన్నవించు.

ఏలూరు, తాలూకా.
దిః ౫-౧౧-౦౫

శ్రీద్వైవాద్వైతమతస్థాపక.
కోటీశ్వరశాస్త్రిశర్మా.

(కర్త్రాచరణానుబంధము) ౧౧. విశేష అనుబంధము.

వివాహాదికాలపరిశిష్టము.

బంధు[illegible] శ్రీవైష్ణవులు దీక్షితపద్ధతియందు [illegible] యాజ్ఞికాదులు దీక్షితపద్ధతులగు [illegible] ముల [illegible] వారి [illegible] వ్యతిరేకాంశములను [illegible] బంధుయాజనపరులు [illegible] అవిధ్యుక్తముగ "దీక్షితపద్ధతి" యందు చేర్చఁబడినవి [illegible].

భోజనవిషయము.

బంధుయాజనపరహితములకై [illegible] వైశ్వదేవము. అధా[illegible] యాజ్ఞవల్క్యాదులగు [illegible] దీక్షితపద్ధతియందు [illegible] వైశ్వదేవము మొదలగునవి [illegible] బంధుయాజనముగల వైశ్వదేవాదిస్వధర్మానుష్ఠానపరులు బంధుయాజనపరహితులచేనొనర్పబడు వైశ్వదేవాదులయందలి వ్యతిరేకాంశముల, వా[illegible] [illegible] వారి గృహములయందు భుజింపవచ్చును. వారట్లు చేయుని [illegible] స్వహస్తపాకముగా నే భుజింపవలయును.

వివాహవధూవరనియమములు.

వివాహచతూరాత్రదీక్షయందు అగ్నిసంరక్షణార్థము వధూవరులు [illegible] గంధర్వులనుంచి [illegible]. వివాహదీక్షామధ్యమందు వధూవరులు పృథక్పాత్రములయందే కాలముననే భుజింపవలయును. ఏకపాత్రయందు భోజనము చేయదగదు. వధూవరులు విధ్యుక్తదీక్షావంతులు కావున [illegible] చేయవలయును.

ఛిదోర్ధ్వపుండ్రధారణము.

ఛిదోర్ధ్వపుండ్రధారియగుస్మార్తమతస్థునకిఅటుఛిదోర్ధ్వపుండ్రముధరించుటనింద్యమనిఒకసంవత్సరపర్యంతముచెప్పుదుయాజకత్వాదులు బంధుయాజనపరులుజరుపవచ్చును. స్మార్తమతదూష్యమగు ఛిదోర్ధ్వపుండ్రధారణము సతతము సంవత్సరాంతమునసైనను విడువనియెడల వానిగృహంబునకు యాజకత్వాదులకు బంధుయాజనపరులుపోగూడదు.

బ్రహ్మచర్యము.

మేఖలాదండాజినములధరించి బ్రహ్మచర్యవ్రతనియమములు గలిగి వేదాధ్యయనముచేయవలయును. నియమములేక చదివిన వేదాధ్యయనము ఫలరహితమగుటయేగాక పాపమునుకూడకలిగించును.

శ్రోత్రియత్వము.

అనాచరణమున ప్రత్యవాయజనకములగు నిత్యకృత్యములకుపయోగించుమంత్రములను తదర్థములనుచదివి యథాశక్తిగ వేదాధ్యయనంబర్థయుతముగ నొనర్చినయెడల శ్రోత్రియత్వములభించును గాని కేవలశాఖాధ్యయనముచశ్రోత్రియత్వములభించదు

సంస్కారము.

నిష్కామకర్మానుష్ఠానమున చిత్తశుద్ధినిపొందుట "సంస్కార" మనియెదరుగాని "కుండలధారణము, తార్కికత్వము" మున్నగునవి సంస్కారశబ్దవాచ్యములు గావు.

యాజకత్వము.

తనకూతునిచ్చివివాహముచేయుటకు తగినవానినిగాని (అన

గావివాహయోగ్యులనుట)లేక సగోత్రులనుగాని కర్మలయందు ఋత్విక్కునిగా(అనగాయాజకునిగా) నేర్పరుచుకొనవలయును- బ్రహ్మచారిగుర్వనుజ్ఞాతుడై యాజనాదికర్మలనాచరించవచ్చును-

నామోచ్చారణవిషయము-

శుభాశుభకర్మలయందు స్వనామాంతమున"శర్మా"యనుపదముచేర్చి వ్యవహరింపవలయును- స్త్రీలకు "దాంతముగ"(అనగా"యజ్ఞపదా" మొదలగునవి)ఆబ్దికాదులయందు ప్రయోగింపవలయును:- మహారాష్ట్రబ్రాహ్మణులలోకొందరు దేవీదాం॥అను పదమును ఉపయోగించుచున్నారు- కొందఱు శుభకర్మలయందు "శర్మా"యనిచెప్పుటకుసంశయించి "నామధేయ"యనుపదముచేర్చెదరు- అటులసంశయించుట శాస్త్రవిరోధము-

కన్యావరణము-

బంధువులు, ప్రేమగలవారలు- ఆలోచనపరులు- సమయానుకూలజ్ఞులుఅయినవారలకేకన్యావరణనిమిత్తమై ఇచ్చెడితాంబూలములనియ్యవలయును.

ఫలప్రదానము-

కుష్ఠరోగి శ్యావదంతుడు అనుపనీతుడు-బ్రహ్మచారి విధురుడు ఈమొదలగువారికి ఫలప్రదానములీయగూడదు-

అధ్యయనము.

శిక్షావ్యాకరణాదిఅంగయుక్తముగ నభ్యసించిన యధ్యయనమునకే సాంగాధ్యయనమని వ్యవహారముగాని పదక్రమజటాదులుమాత్రమే జదివినయెడల సాంగాధ్యయనమనియనుట శాస్త్రనిషిద్ధము.

స్థాలీపాకము.

ప్రతిపత్స్థాలీపాకమునందు యజమానిలేపప్రాశనము చేయవలయును. పత్ని లేపప్రాశనము జేయగూడదు. ఆగ్రయణస్థాలీపాకమున చరువుచేయగా మిగిలిననూతనతండులముల నోటిలోబోసుకొని నవిలిమ్రింగవలయునేగాని చరువును భక్షించగూడదు. ఇదియాపస్తంబఋషియభిప్రాయము.

ఆశీర్వచనము.

ఆశీర్వచనకాలమున ఆయాకర్మానుగుణ్యములగు మంత్రములనుఅనగా వివాహమునకు "అయమగ్నిర్గృహపతిః" మొదలగునవియు ఉపనయనమున "అగ్నిరాయుష్మాన్, త్వయి మేధాం" మొదలగునవియు, గర్భాధానమున ""నేష్టః పత్నీం" మొదలగు మంత్రములనువచించుచు అశీర్వచనము జేయవలయును. వికృతులగుజటఘనాదులచే నాశీర్వదించుటయప్రశస్తము.

దీక్షాగృహభోజనము.

యజమానితనయొక్క పితృదేవతలను నాందీశ్రాద్ధమున ఆవాహనముచేసియే కన్యాదానముచేయుచున్నాడుగనుక యజమానితనవైశ్వదేవస్థాలీపాకాదుల గృహ్యాగ్నియందు నిరాక్షేపణగా జేసుకొనవచ్చునుగాని తదితరులాగృహమున వైశ్వదేవము పితృయజ్ఞము మొదలగునవి చేయగూడదు. కొందఱు ప్రక్కృతానుపయుక్తములగు సంస్కృతశ్లోకఖండముల పామరసమీపమునబలుకుదు స్వాచరితంబే సదాచారంబనునట్లు వచింపుచుందురు. యుక్తాయుక్తపరిజ్ఞానార్హుడగు మనుజుడు ధర్మశాస్త్రానుసారముగ నడుచుట శ్రేయము.

సాంకర్యము.

ఆశ్రమసాంకర్య మతసాంకర్య జాతిసాంకర్యరహితులై యిట్టివారలపొందునూని నిర్దిష్టపథానుసారముగ సంచరించుటయే శ్రేయము. శాస్త్రమార్గవ్యతిరేకులగువారలవెంటబెట్టుకొని ఎల్లకాలము ధనార్జనాపరులయి పిత్రులచేనోసర్పబడు వర్ణాశ్రమాదిధర్మపరిత్యాగంబున కంగీకరింపినవారలకొకింతయేని సద్బోధలుచేయక సంచరించెడి ఇప్పటిపీఠాధిపతుల ఒప్పుకారించుటశాస్త్రవిరుద్ధము అనగా శాస్త్రనిషిద్ధాచారముల దామాచరించుచున్నవారలు [illegible] గురువులయినను నింద్యులగుచున్నారు. అట్టినింద్యులసత్కరించుటయు దూష్యము.

గుర్వారాధనము.

బంధుయాజినపరులందరు తమతమశక్తికొలది గురుకృతజ్ఞతాసూచనార్థము భక్తిశ్రద్ధలతో ప్రతిసంవత్సరము కార్తీకశుద్ధనవమిదినమున గుర్వారాధనము విధిగాజరుపవలయును.

సంధ్యావందనము

శతకాలసంప్రాప్తనియమములతో శుచియై ముఖ్యకాలమున అర్ఘ్యప్రదానము దనుకనైనను సంధ్యావందనమాచరించవలయును అట్టికాలమున జలంబుదొరకనియడల మానసికాచమనముచేసి సంధ్యనుఆరంభించి ధూళిచేత అర్ఘ్యప్రదానమాచరింపవలయును

అవశ్యకర్తవ్యము-

విధ్యుక్తములగుఅంగములకు లోపముసంభవించినను యథాశక్తిగతత్తత్కాలప్రాప్తములగు నియమములతో ఆయాకర్మలనా

చరింపవలయును నే గాని వర్జించగూడదు- వర్జించుట శాస్త్రనిందితము-

బ్రహ్మవిషయము-

ఆయాకర్మ చేయించు బ్రహ్మ, చేయుంచుకర్మ సమాప్తినొందక మునుపు బ్రహ్మాసనమునుండి (మాటిమాటికి) లేచుచుండగూడదు-

పద్ధతిముఖ్యాభిప్రాయము-

జ్ఞానప్రాధాన్యులగు నియోగమతస్థులందరు విధివిహితములగు గర్భాధానాదిఅప్తోర్యామపర్యంతచత్వారింశత్సంస్కారములబహిరంగ సాధనములగాను దయాక్షాంతి అనసూయశౌచ అనాయాస మాంగళ్య అకార్పణ్యఅస్పృహా ఇత్యష్టసంస్కారములనంతరంగసాధనములగాను గ్రహించియున్నారు- ఇదియే శాస్త్రసమ్మతము- కొందరు కామప్రాధాన్యసంకల్పులై శాస్త్రనిశ్చితార్థమును మరచి దయాదులబహిరంగసాధనములగాను గర్భాధానాదిసంస్కారముల అంతరంగసాధనములగాను గ్రహించుచున్నారు- ఇది శాస్త్రనిందితము- ప్రథములు జ్ఞానప్రాధాన్యులనియు, నియోగమతస్థులనియు, వేదాంతులనియు, ఔపనిషన్మతస్థులనియు, శాస్త్రములయందు పర్యాయపదములచే గ్రహింపబడియున్నవారు- ద్వితీయులు కర్మప్రాధాన్యులనియు, భాట్టశిష్యులనియు, వేదవాదమతస్థులనియు, పూర్వమీమాంసకులనియు శాస్త్రములయందు వ్యవహరింపబడియున్నారు- ప్రథములయందు నియోగమతస్థులును, ద్వితీయులయందు తత్ప్రతిపక్షులును చేరుచున్నారు- ఇదికర్మాచరణానుబంధము-

గురుత్రయసభ్యపూజాపరికరణానుబంధము- 20 పేజి 16 లైను.

౧ నూతనవధూగృహప్రవేశము ౨ నూతనగృహప్రవేశము

ప్రతిష్ఠపద్ధతినియమావళి పరిశిష్టము-

హోమము	౮ ఆగ్నేయవ్రతోత్సర్జనము
౧ ప్రతిష్ఠ	౯ వైశ్వదేవవ్రతోత్సర్జనము
ప్రతిష్ఠలు	౧౦ ఆగ్రయణస్థాలీపాకము
ప్రాజాపత్యవ్రతోత్సర్జనము	౧౧ అక్షరాభ్యాసము
సౌమ్యవ్రతోత్సర్జనము	

ఈపైనుదహరించిన కర్మలయందు అంతమున-

ప్రథమతాంబూలము కలాద్వయం రూ౦-౨-౦.

ద్వితీయతాంబూలము కలాచతుష్టయం రూ౦-౪-౦-

తృతీయతాంబూలము కలాద్వయం రూ౦-౨-౦.

సర్వబలి	౪ అశ్వత్థప్రతిష్ఠ
ఈశానబలి	౫ తటాకప్రతిష్ఠ
కామ్యవృషోత్సర్జనము	

ఈకర్మలయందు.

ప్రథమతాంబూలము కలాపంచకం రూ ౦-౫-౦

ద్వితీయతాంబూలము ఏకరూప్యం రూ ౧-౦-౦

తృతీయతాంబూలము కలాపంచకం రూ ౦-౫-౦

మృత్తికాస్నానాదియుక్త సర్వప్రాయశ్చిత్తమున-

ప్రథమతాంబూలము కలాపంచకం రూ ౦-౫-౦.

ద్వితీయతాంబూలము ఏకరూప్యం రూ ౧-౦-౦

తృతీయతాంబూలము కలాపంచకం రూ ౦-౫-౦

నైమిత్తికములు నియమావళియం దనుదాహృతములగు సకలకర్మలయందు గర్భాధానాదిద్వాదశసంస్కారములకు చె

స్త్రీపునర్వివాహము లేక స్త్రీలయ్యెను. ఇదిగురుత్రయప్రత్యక్ష కలదా సంబంధము.

శాస్త్ర[illegible]సంబంధము ౬౭ పేజి ౧౦ పంక్తి [illegible] అనవసరము, వీటిని గృహమునకు తెచ్చుకొని [illegible]సమర్పణము చేయుట శాస్త్రవిరుద్ధము.

అసురులు [illegible] చేయువారలు శాస్త్రార్థముల యందు ముఖ్యముగా అసురీసంపత్తియే ప్రధానము. వేదవాదరతులను శాస్త్రసమయమున సందర్శింపజనదు. వీరితో సంభాషించుటయుకూడదు.

బహిష్కృతసంస్కారణము

N.B. పట్టకారీసటయు, భిదోర్ధ్వపుండ్రము, తలవెంట్రుకల కత్తిరించుటయు, శ్మశ్రుధారణయు, నీలవస్త్రధారణయు, అసురయాజనయు. వీటిని పరిత్యజించినవారలను పద్ధతియందు ప్రవేశపెట్టుకొనవలయును అసూయలేక అజ్ఞానముచే సంచరించువారలకు విషయములను బోధించి, అంగీకరించినయెడల స్వమతమునందు ప్రవేశపెట్టుకొనవలయును.

ఇట్లు,

౨౪-౧౧-౧౦౪ } శ్రీదీక్షితప్రశిష్యుడు,
[illegible]కాం పూర్వ. } యస్. కె. శర్మ.

